# గణేష్ శోభాయాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సహాల మధ్య గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సీపీ సాయిచైతన్య ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా భారీ విగ్రహాలను నిమజ్జనం చేసి యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీపీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడ చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# వరద నష్టపరిహారం అందిస్తాం : వివేకానంద

**ప్రజాపక్షం / చెన్నూర్ :** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. మంగళవారం ఆయన చెన్నూరు మండలంలోని సుందరశాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల మునిగిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల గత ఐదేళ్లుగా రైతులు నష్టపోతున్నారని, గత ఏడాది కూడా వారికి పరిహారం అందించామని గుర్తు చేశారు. సుందరశాలలో సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి పంపి పరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు, దుగ్నేపల్లి పంచాయతీ పరిధిలోని పెద్ద గూడెం, నారాయణపూర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పరిస్థితిని సమీక్షించారు. వర్షపు నీరు నిలువ ఉండకుండామురుగు కాలువలు శుభ్రం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## డిజిటల్ సర్వేను
# ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో జరుగుతున్న డిజిటల్ జనరల్ క్రాప్ట్ ఎస్టిమేషన్ సర్వేను లోపాల్లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినావ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.సర్వే ప్రక్రియలో ప్రతి అధికారి పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.పొరపాట్లు లేకుండా సర్వే చేయడం వల్ల పంట దిగుబడి రేట్ల అంచనాలు పారదర్శకంగా వెలువడతాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కొద్ది రాష్ట్రాల్లో మాత్రమే ఈ డిజిటల్ సర్వే అమలులో ఉందని,దీని ద్వారా ఖచ్చితమైన పంట దిగుబడి వివరాలు లభిస్తాయన్నారు.మొత్తం 68 పంటలపై ఈ సర్వే నిర్వహించాలని,రైతుల సమస్యలను తెలుసుకొని వారికి సరైన అంచనాలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు.అలాగే,ఇటీవల కురిసిన వర్షాలు,వరదల కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు వెంటనే సర్వే చేసి,నివేదికలను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం,వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండ



మానేరులో

గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

**ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి..**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు.

ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మి కి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

**పశువుల యజమానులకు...**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలు..

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో రోజురోజుకూ జిల్లా ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొన్ని రోజుల నుంచి వాతావరణంలో వచ్చిన మార్పులకు తోడు, తాగునీటి పథకాల నిర్వహణలోపం, పడకేసిన పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడంతో జిల్లాలోని పల్లెల, పట్టణ ప్రజలు సీజనల్ విష జ్వరాల బారిన పడుతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూ కడుతున్నారు. ప్రగతి కార్యక్రమాలు చేపట్టి చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనపడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ భారిన పడి రోగులు చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరంతో ప్రభుత్వ, పలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌లుగా చేరి రోజుల తరబడి చికిత్సలు పొందుతున్నారు.*దోమల నివారణపై కార్యాచరణ ప్రకటించేనా...? *ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో వైరల్ ఫీవర్, మలేరియా, టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. దోమల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని అప్పుడే దోమకాటు బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉందనే వాదనలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ప్రజలు అప్రమత్తంగా ఉండడం చాలా అవసరం :*డా. పి శ్రీకాంత్ రెడ్డి, యండి (జనరల్ మెడిసిన్) శ్రీపావని హాస్పిటల్ జగిత్యాల,కొద్ది రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం అధికంగా సాధారణ, వైరల్ జ్వరాలు నమోదవుతున్నాయి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఆకు కూరలు, కాయగూరలు, తాజా పండ్లు ఎక్కువగా తినాలి. ముఖ్యంగా దోమల నివారణకు ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పాత టైర్లు, టబ్బులు, కొబ్బరి బొండాలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్ళపెల్లి 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధి లో బుధవారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు మల్యాల ఏ ఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.దీని వల్ల తక్కళ్ల పెల్లి సబ్ స్టేషన్ పరిధిలో తక్కళ్లపెల్లి వ్యవసాయబావులకు వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు.ఈ అంతరాయానికి క వినియోగదారులు ,రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వవిప్‌ను కలిసిన రాజన్న ఆలయ ఇఒ



**ప్రజాపక్షం/ వేములవాడ:** రాజన్న ఆలయ బాధ్యతలు చేపట్టిన ఈవో ఎల్. రమాదేవి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ కు స్వామి వారి కండువా, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి కి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి మరియు వివిధ కార్యక్రమాలకు సంబంధించి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్చించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ చేపట్టిన ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల తన చిత్త శుద్ధి వ్యక్తపరిచారు.

## నిమజ్జన వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

**ప్రజాపక్షం / ధర్మపురి :** వినాయక నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 6న జరగనున్న గణేష్ ప్రతిమల నిమజ్జనం నేపథ్యంలో ధర్మపురిమండలంరాయపట్నం గోదావరి నదీ తీరాన్ని మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నదిలో నీటిమట్టం అధికంగా ఉన్నందున నిమజ్జన ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లతో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా సంసిద్ధం చేయాలన్నారు.ధర్మపురి నుండే కాకుండా ఉమ్మడి కరీంనగర్, హైదరాబాద్ లాంటి ప్రాంతాల నుండి భారీ గణేష్ విగ్రహాలను రాయపట్నం చేస్తారని ఆయా విగ్రహాల తరలింపును అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. వాటి రూట్‌లో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని, అవసరమైన సంఖ్యలో క్రేన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ లు ఆదేశించారు. వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూధన్, డీఎస్పీ రఘుచందర్, ధర్మపురి పురపాలక కమిషనర్ శ్రీనివాస్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో రవీందర్, సిఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ఉన్నారు.

# రైతులకు యూరియా అందించాలి

### టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాలజిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ఇటీవల భారీ వర్షంతో నష్టపోయిన రైతులని వెంటనే ఆదుకోవాలని, అలాగే ప్రతి ఒక్క రైతుకి యూరియా సరఫరా చేయాలని టిడిపి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం , మల్లాపూర్ మండలాలో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం ద్వారా జగిత్యాల జిల్లాకి చెందిన మంత్రి, కలెక్టర్ వెంటనే స్పందించి నష్టపరిహారం అతి త్వరగా చెల్లించాలని నియోజకవర్గంలో వర్షంతో దెబ్బతిన్న రహదారులు బ్రిడ్జిలు , డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ నాయకులు ఎండీ రఫీ,మహదేవ్, శ్రీనివాస్, రాజేందర్, సుమన్, రాజు, తెలుగు యువత నాయకులు ఎండీ నదీమ్, జగదీష్, సిద్ధు, అభినవ్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ చౌక్ నుంచి విద్యార్థులతో ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్‌లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటమాడడం తగదన్నారు. రేవంత్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేస్తూ నూతన విద్యావిధానాన్ని తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. శాతవాహనలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఆసంపల్లి వినయ్‌సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం భోగేష్, గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, మానస, నాయకులు మధు, సాయి, ఆదిత్య, వంశీ, రామ్‌చరణ్, ఉదయ్ కిరణ్, రాకేష్, రఘు, రాజేశ్వరి, విద్యార్థులున్నారు.

# సంస్థపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/జగిత్యాల:** రెండు తెలుగు రాష్ట్రాల్లో తామ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు , బాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు తామ సంస్థలపై దుష్ప్రచారం చేయడాన్ని సహించేది లేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం అన్నారు. మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ వెయ్యి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తు బాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. తామ సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్లితే ఏపీ, ముబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని తెలిపారు. గత 9 నెలలుగా నుండి తామ సంస్థపై ఫేక్ అంటూ నిరాధారంగా ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు రిజిస్టార్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి జగిత్యాల పట్టణ టవర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లోతుగా విచారించి తామ సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు ఫిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు. ప్రజల ఆదరణ పొందుతున్న తమ సంస్థ భవిష్యత్తులో ఎలాంటి వ్యాఖ్యలు చేసిన న్యాయపరంగా చూసుకుంటామని,వారు లీగల్‌గా ఉన్నామని తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జ్ సెంగపు ముత్తు, పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, ఫార్మర్ కోర్టు స్టేట్ కన్వీనర్ పొదం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## ఫొటోగ్రాఫర్స్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల పరిధిలోని ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంబంధించిన నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నిత్య అవసర వస్తువులు ముడి సరుకులు పెరిగినందున కొత్త రేట్ల పట్టికను సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నరేష్ తో కలిసి ఫోటోగ్రాఫర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ మధునయ్య , ప్రత్యూష,అనుష, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్,ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సముద్రాల రాజేందర్,అనుము వీరస్వామి,సముద్రాల శంకర్,దేశిని రాజు,సతీష్, మనిసాయి,వెంగళ రాజు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అన్నింటిలోనూ అన్నదానం గొప్పది

### లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది అని లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో గణేష్ మండపం వద్ద నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. మంగళవారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి త్రివేణి తిరుమల్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాదాపు 500మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించినారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు జూపల్లి దంపతులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, జూలూరి అశోక్, దీకొండ భూమేష్ కుమార్,ఏరవెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, కట్ల సంపత్, కోడూరి వెంకటేశం,పూసల రామకృష్ణ ,పిట్టల వెంకన్న,ఆడెపు పాండురంగ, రాయిల్ల నవీన్, తాటిపల్లి రాజు మరియు ఉత్సవ సభ్యులు పురం హరికిషన్, బొల్లం అశోక్, పుసాల కృష్ణచారి, గుర్రాల శంకరయ్య, కోడూరి సతీష్, పడాల శ్రీరాములు, రెడ్డి సమ్మయ్య, మెరుగు సంపత్,అనంతుల యాదగిరి,మురళి, శ్రీనివాస్, సత్యం, బాపురావు, మెరుగు రవి పాల్గొన్నారు.

## ఉర్దూమీడియం విద్యార్థినుల ప్రతిభ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పురుమళ్ళ ఫౌండేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 16 సం రాల లోపు విద్యార్థుల కు జాతీయ స్థాయి తెలుగు కథల, కవితల పోటీ నిర్వహించారు.స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల షబ్బం, మాహినూర్ 10 వ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినులు తెలుగు లో కథలు వ్రాసి విజేతలయ్యారు.ఆగస్టు 24న ఖమ్మంలో ఫౌండేషన్ నిర్వాహకులు భోగోజు ఉపేందర్‌రావు, సాహితీ వేత్తల చేతులమీదుగా షబ్బం, మహీనూర్‌లను సత్కరించి,ప్రశంసాపత్రం, నగదు బహుమతి, పిల్లలు వ్రాసిన కథల పుస్తకం బహూకరించారు. ప్రముఖ బాలల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాండ్ర అరుణని, గైడ్ టీచర్ భీమవరపు జ్యోతిని అభినందించారు. విద్యార్థులను, గైడ్ టీచర్ను అభినందించారు.

# రామరాజ్యం తలపించేలా వైఎస్ఆర్ పాలన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే గుర్తింపు పొందుతూ రామరాజ్యం తలపించేలా దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి ,ఏఎంసి చైర్మన్ బీమా సంతోష్ నాయకులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. తదుపరి ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్లు, దళితులు,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేదలకు గృహ నిర్మాణా పథకాలు,ఐటీ రంగం, పరిశ్రమలకు ప్రోత్సాహం, రోడ్లు, విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ , మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతి రెడ్డి, శనిగారపు మల్లేశం, ఇర్నల రాజేశ్వర్ రావు , పురంశెట్టి వెంకటేశం, రాజయ్యా, మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, అవునూరి శ్రీధర్, కస్తూరి హరికిరన్ , కొమురయ్య ,మార్కెట్ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి, కొక్కల జలంధర్ ,చాడ సత్తయ్య , కట్ట లక్ష్మ ణ్ రావు ,సింగిల్ విండో డైరెక్టర్ జలంధర్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతంరాజ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్, నాయకులు రాజారావు, గురిజాల బుచ్చిరెడ్డి,తాడురి సత్యనారాణ, ఆకుల సుమన్ గౌడ్, గడ్డం తిరుపతి రెడ్డి, కసారపు ప్రవీణ్ గౌడ్,కోండ్రా గంగారెడ్డి, లగపతి రెడ్డి ,పస్తం నారాయణ ,సుద్దాల శేఖర్, బుర్ర భూమయ్యా,తుల్ల అజయ్, జెల్ల అనిల్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, రంగు శ్రీను, తాడగొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసిన సేవలలో భాగంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్‌మానేరు ప్రాజెక్టు, వరద కాలువ, కొండగట్టు జేఎన్‌టియు, మంథని జేఎన్‌టియు, శాతవాహన యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కాలేజ్‌లను స్థాపించడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని సుడా చైర్మన్, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సంధర్భంగా డిసిసి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నాడు రైతుల ఆత్మహత్యలను గుర్తించి ఒక్క సంతకంతో రైతు రుణమాఫీ చేయడం, విధ్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఫీజు రీయంబర్స్‌మెంట్, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనే పథకాలను ప్రవేశపెట్టారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో మరెన్నో ప్రజాప్రయోజన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వైయస్ఆర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్, వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కలువల రాంచందర్, మాదాసు శ్రీనివాస్, పెద్దెల్లి ఆంజనేయులు, వెన్నం రజితరెడ్డి, ముస్తాక్, అహమ్మద్ అలీ, బొబ్బిలి విక్టర్, మహమ్మద్ చాంద్, దన్ను సింగ్, కుర్ర పోచయ్య, తోట అంజనేయులు, నెల్లి నరేష్, కుంభాల రాజ్ కుమార్, అబ్దుల్ బారి, చింతల కిషన్ పటేల్, మూల జైపాల్ తదితరులున్నారు.

**ప్రజాపక్షం/ముత్తారం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ వర్ధంతి ముత్తారం మండలం



లోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య లు మాట్లాడుతూ పేద సామాన్య వర్గాల కోసం వైయస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొలినేని బుచ్చం రావు,జాగిరి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కేశనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు,ఆయా గ్రామ మాజీ సర్పంచులు సతీష్, వకులారాణి శంకర్,మాజీ మల్యాల రాజయ్య,వార్డ్ మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,తాళ్లపల్లి కుమార్,రాపెల్లి రాజయ్య,అంబటి చంద్ర మౌళి తదితర కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ :** పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సురేష్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మండుటెండలను లెక్కచేయకుండా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ గ్రామ గ్రామాన పేద బడుగు బలహీన వర్గాల అవసరాలను గుర్తించి పార్టీని అధికారంలోకి తెచ్చారని




గుర్తు చేశారు. మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నెత్తెట్ల కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నదీమ్, నల్లగొండ కుమార్, ఫణీంద్ర, భూపతి, కళ్యాణ్, గంగుల రాకేష్, అడప సంతోష్, కళ్యాణ్, నక్క సంతోష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని, వారి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆ మహనీయుడి విగ్రహానికి రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా డా.రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో దేవుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విధ్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల మనసును దోచుకున్నారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులు కట్టారని, రైతులకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత డా.వైయస్ ఆర్‌కే దక్కుతుందన్నారు. మాజీ కార్పోరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నేతలు, తదితరులున్నారు.



**చొప్పదండి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సంధర్భంగా చొప్పదండి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు




ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, మునిగాల సుధాకర్ గౌడ్, అనుమాండ్ల సత్యం, గుంటి స్వరూప, కోలపూరి శ్రీకాంత్, నల్లాల అఖిల్, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. వైఎస్ఆర్ ఆదర్శ పాలన అందించారని, ప్రజల పట్ల ఆయనకున్న మమకారం, నిస్వార్థ సేవ ఎప్పటికి మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీం పట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కనక దీనేష్, తిమ్మాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, దాసరి మోహన్, కల్లెం శ్రీను, పిట్టల వెంకటేష్, ముక్కెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**చందుర్తి :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండల కేంద్రం లోని బస్టాండు ఆవరణ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యం లో మంగళ



వారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.మెట్ట ప్రాంతమైన వేములవాడ నియోజకవర్గానికి సాగు నీటిని అందించి బీడు భూములను పంట భూములుగా మార్చాలనే దృఢ సంకల్పం లో భాగంగా మండలం లోని మల్యాల గ్రామం లో సాగు నీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మహనీయుడని కొనియాడారు.అంతటి గొప్ప నాయకుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుద్రంగి ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం , మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ , నాయకులు గొట్టె ప్రభాకర్ , పులి సత్యం దారం చంద్రం , పోతరాజు రవి, మర్రి లక్ష్మ ణ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సంధర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్‌బాబు ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వైఎస్ఆర్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గూడపు సారంగపాణి, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ, పెద్ది శివకుమార్, గుడిశాల పర



మేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, మూడెత్తుల మల్లేష్, మోతె మహేందర్, మీస రాజయ్య, మర్రి వీరారెడ్డి ఉన్నారు.

# ఘోష్ కమిషన్ నివేదిక ఓ నాటకం.. వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు..



**ప్రజాపక్షం/వీణవంకః** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాలతో వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కరీంనగర్ జమ్మికుంట రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్లతో తెలంగాణలో బీడులు వారిన భూములను సస్యశ్యామలం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలను చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్‌ను కేసుల్లో ఇరికిస్తుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ఆనవాలను చెరిపేయలేరన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కెసిఆర్ ఉన్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్‌ను జైల్లో పెట్టాలని సిబిఐకి కేసును అప్పగించడం సిగ్గుచేటన్నారు.బిఆర్ఎస్ నాయకులు వాల బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతిరెడ్డి, పాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్, మాడ సాధవరెడ్డి, రాయిశెట్టి లత, నీల కుమారస్వామి, పోతుల నరసయ్య, మర్రి స్వామి, వోరెం భానుచందర్, మహేష్ గౌడ్, కాసర్ల సుధాకర్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలున్నారు.



**గొల్లపల్లి :** కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికకు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల ధర్మారం జాతీయ రహదారిపై మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ ధర్నా , రాస్తారోకో కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని లాక్కున్నారు . మండల అధ్యక్షుడు జలంధర్ మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు ,తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును మూసివేసి నాది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి కాళేశ్వరాన్ని ఎండబెట్టే కుట్రలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,వెంకట మాధవరావు ,కాంపల్లి హన్మాండ్లు,నేరెళ్ల గంగారెడ్డి , ఎరవేణి రమేష్ , అలిశెట్టి రవీందర్ ,అశోక్ రావు ,నల్ల శ్యామ్ ,కనుకుట్ల లింగారెడ్డి ,బలభక్తుల కిషన్ , బోయపోతు గంగాధర్ ,ఆ వారి చందు ,మారం రాజశేఖర్ ,కలకోట సత్యం,కూన రాజేందర్,తూర్పాటి రవి ,తొట్ల లక్ష్మి రాజం ,గోవిందుల జలపతి ,సామల వీరస్వామి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో



ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ రెడ్డి ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం దర్నా రాస్తారోకో చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, నాయకులు జాజాల జగన్ రావు, కంఠం రమేష్, మాజీ వైస్ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, మామిడి నర్సయ్య, బట్టు శేఖర్, నేమురి నరేష్, దోమకొండ చిన్న



రాజన్న, పురుషోత్తం, రెబ్బసి సాగర్, కొప్పెల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన కేసిఆర్ ఆనవాళ్లు రాష్ట్రంలో లేకుండా చేయాలనే దురుద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భారత మాత కూడలి వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పిఎసిఎస్ చైర్మన్‌లు నేరేళ్ల మోహన్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, వేంపేట నర్సారెడ్డి, నాయకులు డీలర్ మల్లయ్య, ఆదిరెడ్డి, రంగు రామాగౌడ్, గౌరు నగేష్, నర్సారెడ్డి, బిట్ల నరేష్, చిట్యాల లక్ష్మి , శరత్ గౌడ్, లింగస్వామి, దశ రెడ్డి, రమేష్ రాజు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వ్యాధులపై ఆశ కార్యకర్తలకు అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ తులసీదాస్ ఆద్వర్యంలో వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలతో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధిక వర్షపాతం నమోదవుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఇంటింటికీ జ్వరం సర్వే చేస్తూ డ్రైడే ఫ్రైడే నిర్వహించాలన్నారు. నిల్వ ఉండే నీటిలో పొడైన డబ్బాలు, కొబ్బరిబొండాలు, సీసాలలో దోమ పొదుగుతాయని, పరిసర ప్రాంతాల్లో పొడి వాతావరణం ఉండేలా గ్రామస్తులకు తెలియజేయాలన్నారు. డెంగీ, మలేరియా, ఫీవర్ టెస్టులు ఉచితంగా వినియోగించుకునేలాచూడాలన్నారు. డాక్టర్ కళ్యాణ్, డా.హిమజ, ఎంఎల్‌హెచ్‌పి రోజా, సిహెచ్‌వో శ్యామల, బాలేశోరి, ఏఎన్ఎంలు, ఆశాలతో పాటు తదితరులున్నారు.

## ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు 4వరకు పొడిగింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య మంగళవారం తెలిపారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ++, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్‌టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని 4వ తేదీలోగా సద్వినియోగం చేసుకోవాలని కౌసల్య సూచించారు.

## ‘2008 డిఎస్‌సి’ ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/జమ్మికుంటః**కరీంనగర్ జిల్లాలోని 2008 డిఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతి రావు అన్నారు. ఈ సంధర్బంగా ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మండలంలోని జమ్మికుంట, మాచినపల్లి, ఆబాది జమ్మికుంట, కోరపల్లి, మోత్కులగూడెం, రంగమ్మపల్లి,



పెద్దంపల్లి, విలాసాగర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సంధర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఫిబ్రవరిలో కరీంనగర్ జిల్లాలో నియామకం పొందిన 2008 డిఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని, వారి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో జాయిన్ కాకుండా ఖాళీగా మిగిలిన నాన్ జాయినింగ్ పోస్టులను సీనియారిటీ లిస్టులలో తర్వాత ఉన్న అభ్యర్థులచే భర్తీ చేయాలన్నారు. జిల్లా సహాధ్యక్షుడు కట్కూరి శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్‌వింగ్ కన్వీనర్ జిట్టవేణి శ్రీను, జమ్మికుంట మండల అధ్యక్షుడు బైరి సురేష్, కామిరెడ్డి రాజిరెడ్డి, కేతిరి శ్రీనివాస్‌రెడ్డి, పింగిలి విజయ, అలబాక ఫణికుమార్, బండ సారంగం, స్నేహలత, పద్మ, వీరాచారి తదితరులున్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**ప్రజాపక్షం/గంగాధరః** ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గంగాధర మండలంలోని కురిక్యాల పిఎసిఎస్ ఎదుట మంగళవారం రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు యూరియా కోసం కార్యాలయం వద్ద పడిగాపులు కాశారు. యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నా బస్తాలు దొరకకపోవడంతో కురిక్యాల వద్ద కరీంనగర్ జగిత్యాల ప్రదాన జాతీయ రహదారిపై బైఠాయించి అన్నదాతలు ఆందోళన చేపట్టారు. యూరియా కావాలి.. సీఎం డౌన్ డౌన్ అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .సాగు సీజన్ మధ్యలో యూరియా ఎరువుల కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని, పంటల సాగుకు తగ్గట్టుగా ప్రభుత్వం యూరియా అందించడం లేదని రైతులు ఆరోపించారు. ఎరువులు దొరకకపోవడంతో విసిగిపోయిన రైతులు చివరకు రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని



నవీన్ రావు రైతులకు సంఘీభావం తెలిపారు. దీంతో ట్రాఫిక్ స్థంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సముదాయించడంతో ఆందోళన విరమించారు. నవీన్‌రావు మాట్లాడుతూ వందలాది మంది రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తుంటే కొరత లేదని చెప్పడానికి ప్రభుత్వం సిగ్గులేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## తీగలగుట్టపల్లి గణనాథుడికి మహా నైవేద్యం



**ప్రజాపక్షం/కరీంనగర్ః** కరీంనగర్ తీగలగుట్టపల్లిలో గాయత్రినగర్‌లో గణేష్ మండపం వద్ద వినాయకునికి ఘనంగా మహానైవేద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని మహిళలందరూ వివిధ 53 రకాలైన మహాప్రసాదాలను తయారు చేసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి మహానైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కె.రాజమౌళి, జె.నరేందర్, అంజన్న, రమేష్, కుమార్ రాజా, శ్రీనివాస్, నాగరాజులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కెసిఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని కొత్తపల్లి మాజీ వైఎస్ ఎంపిపి భూక్య తిరుపతి నాయక్ తెలిపారు. కొద్దిరోజులుగా కవిత చేసే పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ



నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులైనా సహించమని కెసిఆర్ గతంలో చెప్పారని, కన్న కూతురు కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. కెసిఆర్ నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు స్వాగతిస్తున్నారని, పార్టీలో ఎంత పెద్ద వారైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించడం పార్టీ పట్ల కెసిఆర్ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. పార్టీకి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు.

# రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హుజురాబాద్ అంబేద్కర్‌చౌరస్తాలో దర్నా రాస్తారోకో నిర్వహించారు. సిఎం డౌన్ డౌన్, వాడేవ్వడు వీడెవ్వడు కేసిఆర్‌కు అడ్డు ఎవ్వడు, కేసిఆర్ మీద సిబిఐ ఎంక్వయిరీ సిగ్గు, సిగ్గు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతులకు సరిపడే యూరియాతో పాటు రైతు భరోసా, బోనస్‌తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే యూరియా పూర్తి స్థాయిలో అందించాలంటూ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** యువతలో చెడు అలవాట్లను దూరం చేసేందుకు సంకల్ప్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టర్ వి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థలో అహా యువ కార్యక్రమంలో భాగంగా ప్రతి గురువారం సంకల్ప్ క్లినిక్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. చిన్నపిల్లల, మానసిక విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ యువతను సరైన మార్గంలో నడిపేందుకు మానసికంగా సిద్ధం చేసి సరైన చికిత్స అందజేస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ అలెక్ట్ అలీ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. ఇలాంటి వారికి సరైన సమయంలో సరైన చికిత్స అవసరమని, అందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లల విభాగ అధిపతి డా.రమ్య మాట్లాడుతూ గుట్కా, పాన్ మసాలా, మద్యం, గంజాయి, కొకైన్ ,ఆన్‌లైన్ గేమ్ లాంటి మత్తు పధార్థాలకు బానిసైన వారికి సంకల్ప్ సరైనదని తెలిపారు. మానసిక విభాగం అధిపతి డా.పవన్ కుమార్, డా.శ్రీదేవి, డా.సంధ్య, డా.సుశీల, డా.అభిలాష్, డా.ప్రశాంత్, డా.శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ డా.అనిత, డా.సుమన్, డా.రవికుమార తదితరులున్నారు.

## మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తా : రజని



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన విద్యా వేత్త దాసరి రజనీ నియమితులయ్యారు. రజనీని నియమిస్తు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు ఈ సందర్బంగా రజనీ మాట్లాడుతూ తామపై నమ్మకంతో నియమించిన అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ సంక్షేమ సంఘానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరికి అందుబాటులో ఉంటూ బీసీ సంక్షేమ సంఘ మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. రజనీ నియమాకం పట్ల భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీ ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మీ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్‌రెడ్డి, వేముల దేవరాజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లిఖార్జున్, వీరన్న , బొందుకురి శ్రీనివాస్, బశెట్టి దుబ్బరాజం, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు రజనీని సన్మానించారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బీమా వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అంబేద్కర్ స్టేడియంలో భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ మనిషి జీవితంలో వచ్చిన మార్పుల వల్ల పరిసరాల కాలుష్యం వల్ల ఎంత వైద్య సౌకర్యాలు మెరుగుపడినా అనారోగ్యం కూడా అదే స్థాయిలో పెరుగుతోందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే అన్నింటి కంటే ముఖ్యమని తెలియజేస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు ఈ మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకు సహకరించిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. క్యాంపులో కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిషా పబ్బ, ఆర్థోపెడిక్ సర్జన్ డా.రాకేష్, జనరల్ ఫిజిషియన్ డా.లోకేష్, ఫిజియోథెరపిస్ట్ డా.అనిల్, డైటీషియన్లు డా.మమతలు పాల్గొన్నారని హాస్పిటల్ ఇంచార్జి కరుణాకర్ తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, అధికారులు , ఉద్యోగులు, బ్రాంచ్ వన్, బ్రాంచ్ టు నుంచి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సుమారు 300 మంది వాకర్స్ ఈ క్యాంపు సేవలను వినియోగించుకున్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు ఎల్ఐసి ఆధ్వర్యంలో పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు బీమా పట్ల అవగాహన కలిగించడానికి, సమాజం పట్ల ఎల్ఐసి నిబద్దను తెలియజేయడానికి ఈ ర్యాలీని నిర్వహించినట్లు సీనియర్ డివిజనల్ మేనేజర్ తెలిపారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ పరిధిలోని 728 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ భూమికి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాలను తొలగించాలన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో జిల్లా పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, రాతి కడ్డీలు, సూచిక బోర్డులు చేసి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. రివర్‌ఫ్రంట్ నిర్మాణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ భూములు సేకరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులున్నారు.

## 13న జాతీయ లోక్‌అదాలత్

**ప్రజాపక్షం /ధర్మపురి:** ఈ నెల 13న దేశవ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, అధికారులు, న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యోగి జానకి సూచించారు. మంగళవారం జగిత్యాల జిల్లా ధర్మపురి కోర్టులో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్న చిన్న తగాదాలతో క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీవితాంతం వారిని వారి కుటుంబాలను ఇబ్బందులలో పడేస్తాయని కక్షిదారులు ఆలోచించి ఒకరిపై ఒకరు పెట్టిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గంగా భావించి కేసుల నుండి విముక్తి పొందాలని దీనికి జాతీయ లోక్ అదాలత్ వేదికగా సద్వినియోగం చేసుకోవాలని జడ్జి జానకి తెలిపారు. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, ఉమా సాగర్, ఎక్సైజ్ సిఐ మహేందర్ సింగ్ ఠాకూర్, ఎస్సై జమీల్, న్యాయవాదులు బందెల రమేష్, గడ్డం సత్యనారాయణ, రౌతు రాజేష్, కస్తూరి శరత్ కుమార్, రామడుగు రాజేష్, సుంకె రాజు, కలమడుగు కీర్తి, ప్రియాంక, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందడమే లక్ష్యం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సదుద్దేశ్యంతో ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ అయాజ్, ఏడిఎంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణిలు హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళాసంఘాల్లో ఉన్నారని, వారు సొంతకాళ్లపై నిలవడానికి ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్లతో కొత్తవ్యాపారం చేసి ఆర్థికంగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సిఎల్ఆర్‌పిలు జ్యోతి, మంజుల, ఆర్‌పిలు, ఓబిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

**ప్రజాపక్షం/చొప్పదండి:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి నిమజ్జనానికి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ రాంప్ వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి ఎస్సై నరేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు, ఇరిగేషన్ డీఈలు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ గణనాథుల శోభాయాత్రను నిర్వహించాలని, పోలీసులతో సమన్వయం చేసుకుని మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, హెల్త్ ఆఫీసర్, ఫైర్ స్టేషన్ స్టాఫ్, మున్సిపల్ సిబ్బందిలు పాల్గొన్నారు.

## మెనూప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మెనూప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని,అదేవిధంగా కిచెన్‌షెడ్లు నిర్మించాలని రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఎల్లారెడ్డిపేట మండలంలో తనిఖీ నిర్వహించారు.మంగళవారం పోతిరెడ్డిపల్లి,వెంకటాపురం గ్రామాలలో ఉన్న మండలప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కనీస మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారాల లేదా అని పర్యటించారు.విద్యార్థులకు మధ్యహ్న భోజనంలో గోంగూర పచ్చడి మాత్రమే గమనించి ఆగ్రహించారు.పలుకాలనీలలో ఉన్న అపరిశుభ్రమైన వాతవరణాన్ని, చెత్తచెదారం ఉండటాన్ని గమనించారు.అన్నివార్డులలో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని పరిశుభ్రంగా ఉండేట్లుగా ఆధికారులను ఆదేశించారు.పోతిరెడ్డిపల్లిలో నాణ్యమైన భోజనం అందించాలని స్కూల్ ఆవరణలో కిచెన్‌షెడ్‌ను నిర్మించాలని గ్రామకార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల రిజిస్టార్ ప్రకారం తనిఖీలు చేసి డిజిటల్ స్కూల్‌లో బెంచీలు విద్యార్థులకు అందించాలన్నారు.

# నష్టపోయిన ప్రతి పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### వరదలకు తెగిన రోడ్లను మరమ్మతులు చేపట్టాలి

### ఎఐయుకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాగ్మారే మహేందర్ డిమాండ్



**ప్రజాపక్షం/బైంసా :** భారీగా కురిసిన వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి పేద రైతు కుటుంబాన్ని యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఆదుకోవాలని, ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలను తక్షణమే ఆదుకోవాలని కోరుతు బైంసా డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐయుకెఎస్ (అఖిల భారత ఐక్య రైతు సంఘం) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ..ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులను ఆదుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆలోచించి అన్నీ గ్రామాల్లోని పంటకోల్పోయిన రైతాంగానికి ఎకరానికి 50వేలు, యూరియా బస్తాలు, బియ్యం సంచులు కోల్పోయిన వారికీ 50వేలు,తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎఐయుకెఎస్ జిల్లా కోశాధికారి షేక్ చాంద్ పాషా బైంసా మండల నాయకులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## సార్వజనిక్ గణేష్ వద్ద ఎస్పీ పూజలు

**ప్రజాపక్ష/ముథోల్ :** మండల కేంద్రమైన ముథోల్‌లోని రామ మందిర్‌లో ప్రతిష్టించిన సార్వ జనిక్ గణేస్ వద్ద ఎస్పీ జానకి షర్మిల మంగళ వారం పూజలను నిర్వహించి హారతి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఎస్పీని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శోభయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలాచూడాలన్నారు. గణేస్ నిమజ్జన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉత్సవ కమిటీసభ్యులకు తెలియజేశారు. అనంతరం ఎఎస్పీ అవినాష్ కుమార్, సిఐ మల్లేష్, ఎస్సై పెర్సిస్ లను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, అధ్యక్షుడు రోళ్ల రమేష్,ఉపాధ్యక్షుడు తాటివార్ రమేష్,జీవన్,బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, గ్రామభివృద్ధి కమిటీ అధ్యక్షుడు విట్టల్,కోశాధికారి,వెంకటేష్,నాయకులు హన్ యాదవ్, కిషన్ పటేన్,పతంగి కిషన్, లవన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్‌కు మాజీ కేంద్రమంత్రి పరామర్శ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు మాతృమూర్తి గాంగుబాయి అనారోగ్యంతో 4 రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి దర్మోరలో ఆంజనేయులు మాతృమూర్తి ఫోటోకు నివాళులు అర్పించారు.ధైర్యంగా ఉండాలని తెలిపారు.వారి వెంట ముథోల్ ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,పిఎసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,మండల మాజీ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం సుదర్శన్ రెడ్డి,ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముథోల్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు షేపి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల శ్రీనివాస్ ఆర్ష ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సిర్పూర్ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

### బిఆర్ఎస్ నేత బిట్టి శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** సిర్పూర్ నియోజకవర్గ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అసత్యపు ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిర్పూర్ ఎంఎల్ఎ (బిజెపి) డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ఆడుతున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, తక్షణమే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిసి గోస్ కమిషన్ నివేదికను ఖండిస్తున్నామన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో అలసత్వం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రవి, మొండి గోపాల్, బాబాజీతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఆవేదనను పట్టించుకోని ప్రభుత్వం

### బాల్క సుమన్



**ప్రజాపక్షం/చెన్నూరు :** రాష్ట్రంలో ఎరువుల కోసం రైతులు ఆందోళనలు చేపట్టే దుస్థితి నెలకొందని మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రోజున అప్పుడే మంచిగుండే కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు చెన్నూర్‌కు వచ్చిన సుమన్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, ప్రతిపక్షం లో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతన్నలు ఎరువుల కోసం ఆర్తనాదాలు చేస్తున్నారని సుమన్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్, కెటిఆర్‌లను విమర్శిస్తూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప పాలనపై చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేస్తూ, ప్రాజెక్టు జలాలను ఆంధ్రకు తరలిస్తున్నారని విమర్శించారు. గతంలో నియోజకవర్గంలో ముంపునకు గురైన పంట పొలాలకు ఎకరాకు రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని గడ్డం వివేక్ డిమాండ్ చేశారని గుర్తుచేస్తూ, ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన రైతన్నలను ఆదుకోవాలని, లేనిపక్షంలో సొంత నిధులతో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తనపై కోపంతోనే గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన బస్ డిపో, 100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, చెన్నూరు రెవెన్యూ డివిజన్ వంటి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని సుమన్ ఆరోపించారు. మంత్రిగా ఉన్నప్పటికీ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బిసిల ఆశా జ్యోతి రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని సారంగాపూర్ మార్కెట్ కార్యాలయంలో నిర్మల్, ముథోల్, నియోజకవర్గల ఇంచార్జ్ రాం భూపాల్ వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజు నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఆనాడు కామారెడ్డి లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తూ,మున్సిపల్ పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లులకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం అని అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు నూరైనా బీసీలకు రిజర్వేషన్ లు అమలు చేస్తామని నిరూపించిన దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంశిచ్చినారు.బిసిల పట్ల చిత్త శుద్ధిలేని,బిజెపి,టి.ఆర్.ఎస్ నాయకులు ఇప్పటి కైన కపట నాటకాలు మని,అని అన్నరు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్‌యస్ భూ స్థాపితం కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,సారంగాపూర్ మార్కెట్ డైరెక్టర్ లు కొత్త కావు పోత రెడ్డి,సాద ప్రశాంత్,నాగోరావ్,అడెల్లి డైరెక్టర్ బట్టు భోజన్న,మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ షాపి,కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మాజీ సర్పంచ్ పోత రెడ్డి,సీనియర్ నాయకులు వెంకట్ రాం రెడ్డి,కోర్వ నవీన్ రెడ్డి,సత్యపాల్ రెడ్డి,భూమారెడ్డి,మిర్ధ సాయన్న, సూర్యం,శ్రీనివాస్ పడాల నర్సయ్య, కృష్ణ, శైలెందర్, రేగుంట గంగాధర్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలమడుగు గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం కలమడుగు గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా నేరెళ్ళ రాజగౌడ్, ఉపాధ్యక్షుడిగా తిరుమల అంజగౌడ్, సెక్రటరీగా తిర్రి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా సుద్దాల నాగేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సలహాదారులుగా తుదూరి చిన్న రాజు గౌడ్, గుర్రేవు సత్య గౌడ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మోదీ తల్లిపై రాహుల్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**ప్రజాపక్షం/మంచిర్యాల రూరల్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంచిర్యాలలో భారతీయ జనతా పార్టీ ఆందోళన చేపట్టింది. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అమిరిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్నికల సభలో రాహుల్ గాంధీ ప్రధానిని కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దేశ ప్రజలు మూడుసార్లు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. ప్రపంచ దేశాలు మోదీని కీర్తిస్తుంటే, రాహుల్ దానిని జీర్ణించుకోలేక దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్, మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమారస్వామి, నరేందర్, సతీష్, సత్యనారాయణ, విష్ణు, సాయి పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

**ప్రజాపక్షం/కాసిపేట:** మండలంలో జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం రూపొందించిన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ షేక్ సఫ్దర్ అలీ, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మీ నారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### ఎస్‌హెచ్ఒ బాలాజీ వరప్రసాద్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** పండుగలను శాంతియుతంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని ఆసిఫాబాద్ ఎస్‌హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పైకాజీ నగర్ గణేశ్ మండపం వద్ద శ్రీ విద్యా సాయి శివప్రవతి గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా డిజెలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే 100కు సమాచారం అందించాలని కోరారు. పట్టణంలోని గాంధీ చౌక్, సరస్వతి శిశు మందిర్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండలిలో కూడా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# బిసి బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఇటీవలే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన బిసి రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ఈ మేరకు అసెంబ్లీలో బిసి బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బిసి బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్టు 285 ఎను సవరణ బిల్లు, మునిసిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో ఆమోదం పొందినందుకు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని చేపూర్



గ్రామంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు కటికె శ్రీనివాస్, వినోద్ కుమార్ పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్‌సన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క, సీతక్క, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌సభలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. బిసిలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ వెళుతుంటే బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఎన్నో అడ్డంకులు సృష్టించినా ఆ ప్రయత్నం ఫలించలేదని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. ఔచేపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిట్యాల పోశెట్టి, సింధుకర్ చరణ్, జోరిగె దర్మయ్య, కొంపెల్లి సుధాకర్, దేవరాజ్, భూమేష్, లింబాద్రిగౌడ్, సర్దా గంగాధర్ పాల్గొన్నారు



## చిరుతపులిని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** 44వ నెంబర్ జాతీయ రహదారిపై మగ చిరుత పులిని ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. కేశ్‌పల్లిసికింద్రాపూర్ మధ్య జాతీయ రహదారిపై సోమవారం రాత్రి 8.30 ప్రాంతంలో మగ చిరుత పులిని ఢీకొట్టగా వాహనాలు అక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కాగా పోలీసులకు సమాచారమందించగా ఎస్సై మాలిక్ రహమాన్ సంఘటన స్థలానికి వెళ్లి మరణించిన మగ చిరుతపులిని పక్కకు జరిపించి వాహనాలకు రోడ్డు క్లియర్ చేశామని అలాగే మగ చిరుత పులితో పాటు మూడు చిన్న చిరుతపులులు ఉన్నట్లు కనిపించాయని అక్కడ మరణించిన చిరుతపులిని పోస్టుమార్టం నిమిత్తం ఇందల్వాయి అటవీ శాఖ అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** వినాయక నిమజ్జనం జరిగే రాగన్న చెరువును మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్ మంగళవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు, భారీ గేట్ల ఏర్పాటు, కట్టపై బ్లేడ్ ట్రాక్టర్‌తో లెవలింగ్ చేయటం, మొరం పోయటం, వినాయక నిమజ్జనం జరిగే రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనం జరిగే రూట్ మ్యాప్‌లో ఎక్కడ కూడా రోడ్డుపై మట్టి, ఇసుక గాని ఉండకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం జరిగే రోడ్డులో ఎక్కడైనా గుంతలు ఉంటే మొరం పోయాలని సిబ్బందిని ఆదేశించారు. 4 వరకు నిమజ్జనం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు ఓట్ల జాబితా విడుదల

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** గ్రామపంచాయతీ ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో, వివిధ గ్రామపంచాయతీల ఓటర్ల లిస్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాల లిస్ట్ ఎంపీడీఓ సతీష్ కుమార్ విడుదల చేశారు. సిబ్బందితో కలిసి మండల గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్ల లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్, తుదిగా తయారుచేసి విడుదల చేసినట్లు తెలిపారు.

## బాధిత ప్రజలను ఆదుకోవడం సమాజం బాధ్యత

### ఫినిక్స్ గ్రూప్ వరద బాధితులకు 200 బెడ్‌షీట్స్, నిత్యావసర వస్తువుల పంపిణీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బాధిత ప్రజలను ఆదుకోవడం సమాజం బాధ్యత అని ఫినిక్స్ గ్రూప్ సభ్యులు అమర్ అన్నారు. ధర్పల్లి మండలం వాడీ గ్రామంలో ముత్యాల చెరువు తెగిపోవటంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని మంగళవారం వేములవాడకు చెందిన ఫినిక్స్ సభ్యులు అమర్ సంధ్య, విశాలా బట్టల షాప్ వారి సాయంతో వరద బాధితులకు 200 బెడ్‌షీట్స్, 50 నిత్యావసర వస్తువుల పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజా ఉద్యమంలో పని చేసిన ఫినిక్స్ గ్రూప్ సభ్యులు అందరి సాయంతో వరద బాధిత గ్రామమైనా వాడీ గ్రామస్తులకు మా వంతు సహకారమందించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి ఫినిక్స్ సంస్థలా కష్టకాలంలో బాధిత ప్రజలను ఆదుకోవడం సమాజం బాధ్యత అన్నారు. ఒకరికొకరు మానవతా దృక్పథంతో సహాయం చేసుకోవాలని మేము చేసిన ఈ చిన్న సాయం పది మందికి స్ఫూర్తినందించాలని ముందుకు రావటం జరిగిందన్నారు.

కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ జిన్న సాయిలు,మంచికంటి నరేందర్, ధర్పల్లి సాయి, గ్రామస్తులు భాస్కర్, రమేష్, రవి, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

## దుబ్బాతండా సుపోషక్‌కు ఎంపిక కావడం అభినందనీయం

### సుపోషక్ గ్రామ పంచాయతీలో కేంద్ర బృందం పర్యటన

**ప్రజాపక్షం/ఎడపల్లి :** కేంద్ర ప్రభుత్వ పథకమైన సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ కార్యక్రమంలో జిల్లాలో 8గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయని, అందులో ఎడపల్లి మండలానికి చెందిన దుబ్బాతండా గ్రామం ఉండటం అభినందనీయమని ఐసిడిఎస్ పిడి రసూల్ బీ పేర్కొన్నారు. సుపోషక్ గ్రామ పంచాయతీగా ఎంపికైన ఎడపల్లి మండలంలోని దుబ్బా తండాలో మంగళవారం కేంద్రం బృందం సభ్యులు రాజస్థాన్‌కు చెందినన డిప్యూటీ డైరెక్టర్ ఓం ప్రకాష్, సిడిపిఓ రావత్ రాం లతో ఆమె పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. సుపోషక్ పథకంలో భాగంగా ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీలుగా జిల్లాలో 8గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయని అందులో భాగంగానే బోధన్ డివిజన్‌లోని దుబ్బాతండాలో పర్యటించినట్లు కేంద్ర బృంద సభ్యులు తెలిపారు. భారతదేశంలో పోషకాహార లోపాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ఈ అభియాన్ ముఖ్య



ఉద్దేశ్యం. గ్రామ పంచాయతీలను పోషణ రహితంగా మార్చడమన్నారు. ఇందులో భాగంగానే ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు తమకు మండల స్థాయి నుంచి గ్రామ పంచాయతీ వరకు అందే సేవలను ఆన్‌లైన్‌లో పొందుపర్చడం జరుగుతుందని వాటి ఆధారంగా ఈ పథకానికి అంగన్‌వాడీ కేంద్రాల ఎంపిక జరుగుతుందన్నారు. అయితే ఆన్‌లైన్‌లో పొందుపరిచిన వివరాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను తనిఖీ చేపట్టడం కోసం కేంద్ర బృందం పర్యటన కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తమ పరిశీలనలో ఆన్‌లైన్ వివరాలకు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన వివరాలకు తేడా లేకపోవడం గమనించడం జరిగిందని వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ దుబ్బాతండా అంగన్‌వాడీ టీచర్ ను, ఆయాను వారు అభినందించారు. ఈ కార్యక్రంలో బోధన్ సడిపిఓ పద్మ, ఎడపల్లి సూపర్ వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో రూరల ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి మాట్లాడారు. వైఎస్సార్ పార్టీలకు, కులాలకు, మతాకలతీతంగా ప్రజల మనసుల్లో నిలిచిపోయిన నేత న్నారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, ధర్మగౌడ్, అమృతాపూర్ గంగాధర్, ఉమ్మాజీ నరేష్, డైరెక్టర్లు నరేందర్, రాజలింగం పాల్గొన్నారు.

**నందిపేట్‌లో వైఎస్ వర్ధంతి**

నందిపేట్ మండల కేంద్రంలో దివంగతనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పార్టీకి రాజశేఖర్ రెడ్డి మరణం తీరని లోటు, రైతు బాంధవుడు పేదల పెన్నిది ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా నాయకులు, ప్రజలు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : ఎంఇఒ సమ్మిరెడ్డి

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉల్లాస్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మోర్తాడ్ మండలంలోని అన్నీ గ్రామాలలోని గ్రామానికి ఒక ఉపాధ్యాయునికి, అలాగే వీవోఎలకు నవ భారత సాక్షరత కార్యక్రమం ఉల్లాస్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి, ఆర్పీలు రాజేందర్, సిహెచ్ కిరణ్ కుమార్, సిఆర్‌పి లు వి.సాయిరాం, కె.సురేష్, టి.పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## ఐలాపూర్‌లో గణేష్ నిమజ్జనం

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. ఏడురోజులకే ఇక్కడ స్థానిక అంజన్ చెరువులో నిమజ్జనం చేశారు. వర్షాల వల్ల కొంత ఆటంకం జరిగినా గ్రామాభివృద్ధి కమిటి కుల సంఘాల పెద్దలు ముందుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం జరిగాయి. మధ్యాహ్నం నుంచే ఈ కార్యక్రమం ప్రారంభమైంది. కొన్ని గణేష్ యూత్ సంఘాల వారు అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. సాయంత్రం నందిపేట్ పోలీసులు బందోబస్తు మధ్య నిమజ్జనం జరిగింది. లడ్డు వేలం పాట జరిగింది.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యం : ఎంఇఒ గాలప్ప

**ప్రజాపక్షం/ఎడపల్లి :** సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యమని ఎడపల్లి ఎంఈఓ గాలప్ప అన్నారు. ఎడపల్లి మండలంలోని తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉల్లాస్ (నవ భారత అక్షరాస్యత కార్యక్రమం)పై మండలంలోని 17గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర విద్యశాఖలు సంయుక్తంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. సమాజంలోని అందరికీ జీవిత కాల అభ్యాసాన్ని అందించడం, 15ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందజేత

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని పలు గ్రామాలలో బీజేపీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డి పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన బాచన్‌పల్లి గ్రామానికి చెందిన శెట్టి ప్రేమ్‌చంద్‌ను బీజేవైయం భీమ్‌గల్ నూతన మండల అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. వారి వెంట భీమ్‌గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్, పట్టణ అధ్యక్షులు కనికరం మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, సీనియర్ నాయకులు మహిపాల్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు తోట గంగాధర్, సీనియర్ నాయకులు సంధ్యరాజు, తక్కువరి అంజయ్య, శెట్టి లక్ష్మణ్, హరిప్రసాద్, సురేందర్, గంగాధర్ గౌడ్, హకీమ్, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, బీజేవైయం యువకులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో స్కూల్ హెడ్మాస్టర్లు, వీఓఎలకు ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ ఇవ్వటం జరిగిందని ఈ శిక్షణలో ఎంఈఓ స్వామి పాల్గొని మాట్లాడారు. వయోజన విద్యను అందరూ కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఉల్లాస ముఖ్య ఉద్దేశ్యం ప్రాథమిక అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు ప్రాథమిక విద్య నిరంతర విద్య వృత్తి నైపుణ్యాలపై మాట్లాడటం జరిగిందని ప్రతి గ్రామంలోని మహిళలందరూ కనీసం చదవటం రాయడం అంకెలను గుర్తించడం, కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం వంటివి నేర్చుకోవాలని ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ శిక్షణ కార్యక్రమం ఇచ్చిన ఎడ్ల శేఖర్, ప్రభాకర్, కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎంలు, అన్ని గ్రామాల వీఓఎలు, సీసీలు, నరేష్, గంగసాయిలు, శ్రీనివాస్, గడాల రఘుపతి పాల్గొన్నారు.